# జైమిని Jaimini

**Astrological Bi-Linguval monthly e-magazine**

*(Available in 'Telugu' and 'English' languages)*

**February 2018**





# Jaimini

## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English

**Founder Editor-** Sampath kumar Medavarapu

**Editor-** Shanmukha Teli

**Volume-1 ; Issue-8** **7-02-2018** **సంపుటి- 1సంచిక-8**

श्लो॥ दशा प्रबन्धेन विचिंतयेत् दृढम्
दृढेतरं चाऽष्टकवर्ग गोचरैः
दृढाऽदृढं योगवशेन चिंतयेत्
इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥

Dṛḍha karma can be Known by present **Daśā**

Adṛḍhakarmā by **Aṣṭakavarga-Gocāra** [Transit ],

Dṛḍhādṛḍhakarmā by **Yoga**.

Thus the micro level technique of the predictions.

**All published articles will become automatically copyrighted to the Jaimini Bi-lingual Monthly eMagazine Telugu & English, unless otherwise stated.**

# Jaimini

## Astrological Bi-lingual

## Monthly eMagazine

## Telugu & English


www.jaimini.org

sampathkumar57@gmail.com

Volume-1 ; Issue-8 Feb 2018



Editors-

Sampath kumar Medavarapu – Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh.K

3-YVLN Prasad

4-Chandrasekhar Rao.CH

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-Nirmala Devi.K

9-Dr. Sunadari Prakhya

10-Kamala Devi.N

11-Nanaji Patnaik

12-P.V.Ramana


## CONTENTS


1-సంపాదకీయం- సంపత్ కుమార్ .M

2- జాతక సార సంగ్రహం-సంపత్ కుమార్.M

3-సంతాన యోగములు-P.V.Ramana

4-Sthira Dasa-Sampath kumar.M

5-Sula Dasa-Dileep.T


Next Issue features....................

# సంపాదకీయం Editorial

ఈ సంచిక నుంచీ శ్రీరాఘువ భట్టు రచించిన **జైమిని సూత్ర భాష్యం** అనబడే జాతకసార సంగ్రహం సీరియల్ గా ప్రచురిస్తున్నాము. ప్రతీనెలా 7 పేజీలు ఇస్తాము. త్వరలోనే దీని ఇంగ్లీషు అనువాదం కూడా జరుగబోతున్నది.

భాగాధికగ్రహమూ, ఆత్మకారకుడని రెండు విధాల వేయడం ఉత్తమమనీ ,జైమిని పంచమాధ్యాయం వల్ల నాకు రూఢి అయినది. మే నెలనుండి "జైమిని" English-తెలుగు శిక్షణ మూడవ బ్యాచ్ ,వాట్సాప్ గ్రూప్ లో మొదలవుతుంది.

Argala system is an unichque tool for predicting events in an easy manner. , Verify the

1-Darargala- 4-2-11;

2-Kamargala[ Un-obstructive linchpin]-3;

3-Trkonargala-5-9;For Ketu we have to verfy in reverse manner. It is very useful and easy to predict events accurately.

Readers are requested to write articles on Jaimini system.

From May-2018 , there will bw whatsapp teaching ,Jaimini system in English – Hind and Tamil. Interested students may contact this email.

Sampathkumar57@gmail.com

స్వస్తి


25-01-2018;

Sampath kumar.M

Un-published *5th Chapter* of "Upadesa Sutras"

This 5th Chapter taken from Sri Ravindra Bhgavat, which was came to his hands from Sri Mathura Krishnamurthy Sastry garu and himself got from his Guru Sri Sripada Venkataramana Daivajna.

First time this 5th Chapter being coming in to light with "*Sampathkaree*" English translation



"*Sampathkaree*" English translation by Sampath kumar.M

5th Chapter in Jaimini "Upadesa Sutra"

Will be continued from next Issue………

we regret for break of this serial.

# INDIA's Mahadasa From To

Saturn 1946-07-21 1965-07-21

Mercury 1965-07-21 1982-07-21

Ketu 1982-07-21 1989-07-21

Venus 1989-07-21 2009-07-21

Sun 2009-07-21 2015-07-21

Moon 2015-07-21 2025-07-21

Mars 2025-07-21 2032-07-21

Rahu 2032-07-21 2050-07-21

Jupiter 2050-07-21 2066-07-21

# Quiz-2 [ లోక్ సభ ఎన్నికలు ]

## బహుమతి[1] 1116 ₹

ఈ కింది జాతకాలు పరిశీలించి 2019 భారతదేశ ఎన్నికలలో –ప్రధానమంత్రి యోగం ఏ పార్టీకి ఉన్నది ? – తెలుగులోగానీ ఇంగ్లీషులో గానీ వివరించవచ్చు.కొన్ని వివరములు ఇక్కడ ఇవ్వబడినవి.

Last Date; 27-February-2018

1-నరేంద్ర మోడీ DOB = 17-09-1950; TOB=11-11 A.M; POB=Vadanagar [Gujarat]

2- BJP founded on April 6, 1980 . at 11:40 AM in New Delhi.

3-Congress [I] –founded on 2 Jan 1978, 11.50.AM in Delhi

4-Sonia Gandhi- 09-12-1946 ; 9.00 P.M; Lusiana


నియమాలు- ప్రాచీన సంప్రదాయరీత్యా రీత్యా రాశి-నవాంశ-ఆరూఢం , మూడూ పరిశీలించాలి. పరాశర విధానంలోని వింశోత్తరీ లేదా జైమిని విధానం లోని ఏ రాశిదశ అయినా గ్రహించవచ్చు.జైమినితో బాటు నాడీ - K.P పరిశీలించవచ్చు

జైమిని పరిశీలన తప్పనిసరి.ముఖ్యంగా "జైమిని"విధానం పరిశీలించని ,కేవలం పరాశర విధాన విశ్లేషణలు ప్రచురణకు స్వీకరించబడవు.అందరి విశ్లేషణలూ వారి ఛాయా చిత్రములతో ఫిబ్రవరి- సంచికలో వరుసగా ప్రచురించబడును. ఎన్ని పేజీలయినా వ్రాయవచ్చు.

తెలుగులో-గౌతమి –Font; Size-14; Paper size -A-4

In English-Times New Roman font; Size-12; Paper size -A-4

[1] - విజేతలు అధికమైనచో బహుమతి నగదు పంచబడును.లేదా బహుమతి మొత్తం పెంచబడును.
ఈ విషయములో సంపాదకునిదే తుది నిర్ణయము.


శ్రీ రాఘవభట్టు విరచిత
జైమిని సూత్రభాష్యమ్
( జాతకసార సంగ్రహం )
12 ఆయుర్దాయ దశలు - ఉదాహరణలతో
బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్ కుమార్
M.A సంస్కృతం
ప్రింట్ బుక్ కావలసినవారు
మోహన్‌పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరం - 533101.
ఫోన్ : 0883 - 2462565, సెల్ : 9032462565
వెల :
200/-

*Good Luck*

## గొట్టుముక్కల రాఘవభట్టు [ 1704 ]

విరచిత

# జాతకసార సంగ్రహమ్

**జాతక సార సంగ్రహం తెలుగు అనువాదం ఈ నెల నుంచీ సీరియల్ గా ప్రచురింపబడుచునది.**



క్రీ॥శ॥ 1704 సం॥లో
శ్రీ రాఘవభట్టు రచించిన

**జైమిని సూత్ర భాష్యమ్**

( జాతక సార సంగ్రహం )

అనువాదం
బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్‌కుమార్,
M.A., సంస్కృతం

1991 స్థాపితం
**జైమిని జ్యోతిష కేంద్రం**
కాకినాడ - 533 003

ప్రకాశకులు: ఫోన్ : 0883-2462565
**మోహన్ పబ్లికేషన్స్**
అజంతా హోటల్ ఎదురుగా, కోటగుమ్మం,
రాజమహేంద్రవరము - 1.

Face Book / MohanPublications - GranthaNidhi.Blogspot.in
MohanPublication.com - YOU TUBE/MOHANPUBLICATIONBHAKTI

కాపీరైట్ 2018 వెల : రూ॥లు 200/-

# జాతకసార సంగ్రహం

(12 ఆయుర్దాయ దశలు, ఉదాహరణలతో)

రాఘవభట్టు

అనువాదం

మేడవరపు సంపత్‌కుమార్

ప్రధమ ముద్రణ :

2018

www.jaimini.org

sampathkumar57@gmail.com.

Mobile : 9441166116
7032234377
7799227072

కాపీలకు: ఫోన్ : 0883-2462565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా, కోటగుమ్మం,
రాజమహేంద్రవరము -1.

## పీఠిక

జైమిని విధానంలో పట్టు సాధించి, ఖచ్చితమైన ఫలితాలు చెప్పాలంటే వ్యాఖ్యాన గ్రంధాల ఆవశ్యకం ఎంతో ఉన్నది. భారతీయ జ్యోతిషశాస్త్రంలో ప్రస్తుతం లభిస్తున్న వందలాది గ్రంధాల్లో సూత్రశైలిలో వ్రాసిన ఏకైక జ్యోతిష గ్రంథం జైమిని మహర్షి వ్రాసిన "ఉపదేశ సూత్రములు".

ఈ గ్రంథం "కటపయ" సిద్ధాంతరీత్యా మాత్రమే అర్థమగును. కేవలం వాచ్యార్థం ద్వారా అందలి విషయమును గ్రహించ శక్యము కాదు. ఈ ఉపదేశ సూత్రములు క్రీ.పూ. 3242.4.17వ తేదీన, శ్రీకాళ యుక్తి నామ సం॥ర జ్యేష్ఠ శుద్ధ విదియ ఆర్ద్రా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం శనివారం, సప్తగ్రహ కూటమిలో రచించబడినది.

ఉపదేశ సూత్రములపై, మొట్టమొదటి వ్యాఖ్యాన గ్రంథము, "వృద్ధ కారిక" ఇది వృద్ధయవనాచార్యులచే క్రీ.పూ. రెండవ శతాబ్దములో కారికా శైలిలో రచించబడినది అనంతరం సంస్కృత భాషలో చాలా వ్యాఖ్యానములు వ్రాయబడ్డాయి. కల్పలత అను మరొక సంస్కృత వ్యాఖ్యాన~~మాలో~~ గ్రంథమున్నది, దీనికి చాలా ప్రాధాన్యమున్నది. దీనిని సోమనాథ మిశ్ర క్రీ.శ. 3వ శతాబ్దంలో రచించాడు. ఇతడు విక్రమాదిత్యుని ఆస్థాన పండితుడు. ఆ కాలములో కాళిదాస మహాకవి రచించిన "మూలశాస్త్రం" అనే జ్యోతిష గ్రంధం ఉండేది. ఈ విషయం స్వయంగా "కల్పలత"లో సోమనాథుడే తన గ్రంథంలో పేర్కొన్నాడు.

ప్రాచీన వ్యాఖ్యాన గ్రంథాలకు ధీటుగా, అర్వాచీన వ్యాఖ్యాన గ్రంథం "జ్యోతిషసార సంగ్రహం" ఇది క్రీ.శ. 1704 సం॥లో శ్రీ గొట్టుముక్కల రాఘవభట్టు చేత సంస్కృత భాషలో రచించబడినది. ఇదే గ్రంథము "జైమిని సూత్రభాష్య" మనుపేర, తెలుగు తాత్పర్య సహితముగా 1886.2.16వ తేదీన మద్రాసులో ప్రచురితమైనది. దీనిని శ్రీ ఆలూరు ఏకామ్ర పండితులు ముద్రించారు. శ్రీ నోరి గురులింగ శాస్త్రిగారు అనువదించారు. ఈ గ్రంథము ఇపుడు లభించుటలేదు.

# జాతకసార సంగ్రహం

జాతకసార సంగ్రహమును శ్రీ రాఘవభట్టు మూడుపరిచ్ఛేదములుగా రచించారు. 1. ఆయుర్దాయ పరిచ్ఛేదము; 2. ఫలితపరిచ్ఛేదము 3 యోగపరిచ్ఛేదము.

ప్రథమ పరిచ్ఛేదమయిన ఆయుర్దాయ పరిచ్ఛేదములో 12 ఆయుర్దాయ రాశిదశలు వివరింపబడ్డాయి. వీటిద్వారా జాతకుడు ఎంతకాలము జీవించును? ఏ సం॥లో మరణించును? అను విషయము తెలియగలదు. ముఖ్యమైన విషయం ఏమిటంటే, 12 ఆయుర్దాయ దశలకూ ఒకే ఉదాహరణ జాతకం ఇచ్చి మరణదశ అంతర్దశ నిర్ణయించడం జరిగింది. ఇంత విపులంగా, ఒకే జాతకాన్ని 12 దశలకు అన్వయించి విశ్లేషించడం ప్రాచీన అర్వాచీన గ్రంధాలలో ఎక్కడాలేదు.

ఆయా దశల విశ్లేషణలో ఎన్నో మరణ కాలనిర్ణయసూచకాలు, తులనాత్మక అధ్యయనంలో ఇతర విధానాలతో పరిశీలించవలసినవి చాలా ఉన్నాయి.

ఈ ప్రథమ "ఆయుర్దాయ పరిచ్ఛేదం"లో 12 దశలూ, వరుసగా ఇలా వివరించబడ్డాయి. 1. హొరాదశ 2. దర్పణదశ 3. శూలదశ 4. బ్రహ్మ మహేశ్వర దశ 5. ఆత్మనాడీదశ 6. స్థిరదశ 7. వర్ణదశ 8. చర పర్యాయదశ 9. ఆత్మనోభావపాంశదశ 10. ఛాయాభావపదశ 11. ఆత్మాంశ భావపాంశదశ 12. ద్రేక్కాణదశ. ఇవన్నీ చాలా విశదంగా వ్యాఖ్యానం చేయబడినవి.

## ఇది భాష్యమా ?

ఈ "జాతకసార సంగ్రహం" 1886లో ముద్రించినపుడు దీనిని "జైమిని సూత్రభాష్యం" అని పేర్కొన్నారు. అయితే దీనిని భాష్యం అనవచ్చునా ? అంటే- అనవచ్చు. అని సప్రమాణంగా ఇచట వివరించబడుతున్నది. 'భాష్యం' అన్నదానికి లక్షణం, ప్రమాణ శాస్త్రవేత్తలు (తార్కికులు) ఇట్లు పేర్కొన్నారు.

శ్లో॥ సూత్రార్థో వర్ణ్యతే యత్ర శబ్దై సూత్రానుసారిభిః ।
స్వపదానిచ వర్ణ్యంతే భాష్యం భాష్యవిదోవిదుః ॥

తాత్పర్యం : మూల సూత్రముల అర్థము వివరించి, సూత్రమును అనుసరించు పదములతోనూ, భాష్యకార స్వపద వచనములతోనూ విశదీ కరించునది. "భాష్యం" అనబడును.

జాతకసారసంగ్రహములో రాఘవభట్టు 12 దశలకూ అధికార సూత్ర ములను వివరించి, ప్రాచీన "వృద్ధకారికా" ప్రమాణములతో సూత్రానుసార ముగా వ్యాఖ్యానించి, ఉదాహరణ జాతకముతో సందేహమునకు తావు లేకుండా లిఖించినాడు.

ప్రమాణశాస్త్ర పారావారీణుడై, వర్థమానోపాధ్యాయుడు తన "న్యాయ నిబంధప్రకాశ"లో భాష్యం అను దానిని ఇట్లు లక్షణీకరించినాడు.

"సూత్రం బుద్ధిస్థీకృత్య తత్పాఠం నియమం వినాపి తద్ వ్యాఖ్యానం భాష్యం, యద్వా - సూత్ర వ్యాఖ్యానాంతరమనుపజీవ్య తద్ వ్యాఖ్యానం భాష్యమ్" వ్యాఖ్యానంతరముపజీవ్య సూత్ర వ్యాఖ్యానం వృత్తిః" ॥

తాత్పర్యం - మూల సూత్రములను మనసులో ఉంచుకొని దాని పాఠ నియమం, అనగా వరుసక్రమం పాటించకుండా వ్యాఖ్యానించుట భాష్యం అనబడును. (ఇందుకు ఉదాహరణగా సోమనాధుడు వ్రాసిన "కల్పలతా" జైమిని సూత్రభాష్యం పేర్కొనవచ్చును. అందులో సూత్రముల ప్రస్తావనగాని, వరుసక్రమంగాని పాటించలేదు.)

లేదా - ఇతర వ్యాఖ్యానములను పరిశీలించకుండా, చేయు వ్యాఖ్యా నము కూడా భాష్యమనబడును. (ఉదా - పతంజలి యోగ సూత్రములకు, వ్యాసభాష్యం)

ఇతర వ్యాఖ్యానములను పరిశీలించి, చేయు వ్యాఖ్యానము "వృత్తి" అనబడును. (ఉదా-జైమిని సూత్రములకు గల "గురువృత్తి" ఇది ఒకటవ అధ్యాయము పూర్తిగా ఉన్నది. రెండవ అధ్యాయము అసంపూర్ణముగా నున్నది. అముద్రితము)

## " సంగ్రహం " అంటే ఏమిటి ?

"జాతకసార సంగ్రహం" అనే గ్రంథనామంలో సంగ్రహం అన్న దానిని "లాక్షణికులు" ఇట్లు నిర్వచించారు.

శ్లో॥ విస్తరేణోపదిష్టానాం అర్థానాం సూత్రభాష్యయోః ।
నిబంధోయస్సమాసేన సంగ్రహం తం విదుర్బుధాః ॥

ఉదయనాచార్యుడు "కిరణావళి"లో తాత్పర్యం - సూత్రములందు- భాష్యమునందూ విస్తారముగా చెప్పినదానిని, ముఖ్యవిషయమును సారముగా గ్రహించి ఒక గ్రంథముగా వ్రాయుట "సంగ్రహం" అనబడును.

జైమిని ఉపదేశ సూత్రములనూ కల్పలతా భాష్యమును పరిశీలించి, తాను స్వంతముగా పరిశీలించి, అనుభవములో తెలుసుకొన్న దానిని వ్రాసిన కారణంగా "సంగ్రహం" అని రాఘవభట్టు నామధేయం చేశాడు.

గ్రంథప్రారంభంలో మంగళాచరణం అయిన పిమ్మట - "తత్సూత్ర ప్రతిపాదిత దశామధ్యే అస్మద్ బుద్ధ్యారూడాః కాశ్చన ఆయుర్దాయదశాః ఫలదశాశ్చ లిఖ్యంతే" అని చెప్పినాడు.

అనగా - సూత్రములలో చెప్పబడిన దశలలో నా బుద్ధికి స్ఫురించిన కొన్ని ఆయుర్దాయ దశలు (12) కొన్ని ఫలితదశలూ (15) వ్రాయబడు చున్నవి.

ఈ విధముగా ఈ "జాతకసార సంగ్రహం" అటు సంగ్రహమూ ఇటు భాష్యమూ అని అనడంలో ఏమీ అతిశయోక్తిలేదు. స్వభావోక్తియే అగును.

## ఏ దశ ఎవరికి ఉపయోగించాలి

12 ఆయుర్దాయదశలలో, ఏరాశి దశ ఏ జాతకానికి ఉపయోగించాలి? అనే విషయంలో చాలామందికి సందేహాలున్నాయి. రాఘవభట్టు రీత్యా ఏ రాశి దశకూ ప్రత్యేక నియమాలు ఏమీలేవు. అన్నిరకాల ఆయుర్దశలనూ, అన్ని లగ్నజాతకులకూ వాడవచ్చు. ఈ విషయమును ధృవీకరించుటకే, ఒకే జాతకమును తీసుకొని 12 ఆయుర్దాయ దశలకూ ఉదాహరణగా విశ్లేషించినాడు.

కనుక- జైమిని జ్యోతిష పండితులు, ముందుగా జాతకుని దీర్ఘ-మధ్య -అల్పాయుర్దాయములను నిర్ణయించి, అటు పిమ్మట 12 ఆయుర్దాయ దశలలో 4 లేదా 5 దశలు కట్టి ఖచ్చితముగా మరణకాల నిర్ణయము చేయవచ్చును.

"పూర్వమాయుః పరీక్షేత । పశ్చాజ్జాతకమాదిశేత్" అని శాస్త్రవచనం. అనగా జాతకునికి ముందుగా ఆయుర్దాయము పరిశీలించాలి, ఆ తరువాతనే ఫలిత పరిశీలనను చేయాలి.

# 12 ఆయుర్దశల సంగ్రహ పరిచయం

జైమిని రాశి దశలు చాలా విశిష్టమైనవి. దశా ప్రారంభరాశి నిర్ణయం కూడా ఎంతో శాస్త్రీయంగా అపూర్వంగా చేయబడుతుంది. 12 ఆయుర్ద శలూ, వాటి ప్రారంభరాశి దశ ఏవిధంగా ఉంటుందో చెప్పి తరువాత ఒక పట్టిక ద్వారా విశేష వివరములు తెలిజేస్తాను.

1-లగ్నం నుంచి ప్రారంభం అయ్యే రాశి దశలు - 2

1 హోరా దశ; 2 ఆత్మనాడీ దశ

2- లగ్నం లేదా అభిముఖరాశినుంచి ప్రారంభం అయ్యే రాశిదశ-1

1 దర్పణ దశ;

3-లగ్నసప్తమాల్లో బలమైనరాశి నుండిప్రారంభంఅయ్యేరాశి దశలు-2

1 శూలదశ; 2 చరపర్యాయదశ

4-"బ్రహ్మగ్రహం" నుండి ప్రారంభం అయ్యే రాశి దశలు - 2

1. బ్రహ్మ మహేశ్వర దశ 2. స్థిర దశ

5- అష్టమరాశి నుండి ప్రారంభం అయ్యే రాశి దశ - 1

1 ద్రేక్కాణదశ

6 అష్టమాధిపతి ఉన్న రాశి నుండి ప్రారంభంఅయ్యే రాశిదశలు-2

1-ఆత్మనోభావపాంశదశ; 2 జాయాభావపదశ

7-భాగాధిక గ్రహమున్న రాశినుండి ప్రారంభం అయ్యేరాశి దశ-1= ఆత్మాంశ భావపాంశదశ.

8-విశేష నియమములతో ప్రారంభం అయ్యే రాశి దశ-1, 1-వర్ణదశ

మేషం నుండి హోరాలగ్నం దాకా మరియు మేషం నుండి లగ్నం దాకా లెక్కించి...పరిశీలించి నిర్ణయించేది 1 వర్ణ దశ.

ఈ విధంగా, 12 ఆయుర్దాయదశలూ, 8 విధాలుగా మొదలయ్యి ప్రకృతి చక్ర, వికృతి చక్ర పదక్రమాది విశేషరీతులలో అనంతర దశలు కలిగి ప్రత్యేక మరణకాల సూచనలతో అనుభవమునకు సరిపోవుచూ "జైమిని జ్యోతిష విధానము" యొక్క గరిమనూ వైశిష్ట్యమునూ తెలుపుచున్నవి.

ఇపుడు ఒక పట్టికద్వారా, మరణరాశి నిర్ణయము, ఆయా రాశిదశలలో ఏవిధముగా చేయబడునో "స్థాలీపులాక" న్యాయముగా, "విహంగ వీక్షణ" న్యాయముగా చెప్పుచున్నది.

సశేషం....

# సంతాన యోగము -1

**-పి.వి.రమణ**

జ్యోతిష సూత్రములను ఆకళింపు చేసుకునే కొలది హేతువులు దర్శనమిస్తుంటాయి. అందుకే, ఒక యోగాన్ని పరిశీలించేటప్పుడు తత్సంబంధ కారకుడిని, అధిపతిని నిశితంగా పరిశీలించనిదే ఫలితాన్ని గ్రహించడం క్లిష్టతరమన్న పూర్వాచార్యుల సూచనను దృష్టిలో ఉంచుకుని జాతకం లో గల సంతాన యోగ విషయాలను విశ్లేషించి నట్లయితే:

జైమిని విధానములో సంతాన విషయాలకు ఉపపదం, ఉపపదాధిపతి, పుత్రపదం ప్రాతినిధ్యం వహిస్తాయి. జన్మ లగ్నము నుండి పంచమ- నవమ స్థానములను, ఉపపదం, తదధిపతి నుండి పంచమ, సప్తమ, నవమ స్థానములను, పుత్రపదం(కు)ను, సరి బేసి రాశుల బేధాన్ని పరిగణించి సంతాన విషయాలను స్పష్టంగా తెలుసుకొనవచ్చును.

అదేవిధమున, గ్రహములకు గల కారకత్వముల దృష్ట్యా రవి-రాహు-గురువు లు అధిక సంతానమునకు, చంద్రుడు పరిమిత సంతానమునకు ,బుధ -శుక్ర-శని గ్రహములు సంతానము లేకుండా ఉండుటకు ప్రాతినిధ్యము వహించగా, కుజ-శని-బధ గ్రహముల దృష్ట్యా దత్తత, పెంపుడు మరియు ఆధునిక కాలపు వోకడల సంతన యోగ ప్రాప్తి, ఇత్యాది గా గల యోగములు విషయాలు అవగతము అవుతాయి.

- ఆరూఢ లగ్నాత్తు గానీ, కారకాంశ లగ్నాత్తు గానీ, ఉపపదాత్తు గానీ, పంచమ స్థానమునందు గురు- శుక్ర- పూర్ణ చంద్రులలో ఎవరు ఉన్నా సంతాన యోగము కలుగతుంది.
- ఉపపదమునుండి సప్తమస్థామునకు రవి- గురు- రాహు సంబంధమున్నచో విశేష సంతాన ప్రాప్తి ఉంటుంది. అదేవిధంగా ఉపపదాధిపతికి సప్తమము నందు రవి-రాహువులు స్థితి, మరియు రవి- రాహు- గురులకు నవమమునకు సంబంధము వలన అధిక / బహు సంతానమునకు కారణమవుతుంది

ఉపపదం, దాని ద్వితీయం, బేసి రాశులయి పుత్రకారక సంబంధమున్నట్లయితే పుత్ర సంతానం / అధిక సంతానం కలుగుతుంది. సరి రాశి అయితే తక్కువ సంతానం కలుగుతుంది. మిశ్రమ గ్రహాలు ఉన్నట్లయితే (సంతాన కారక గ్రహాలు / సంతానం ఇవ్వని గ్రహాలు) సంతానం ఆలస్యంగా కలుగుతుంది.

- ఉపపద సప్తమమునకు అయిదవ ఇంట అంటే ఉపపదమునకు ఏకాదశ స్థానమున చంద్రుడు స్థితినొందిన, ఉపపద / జన్మలగ్నము నుండి నవమము నందు చంద్రుని స్థితి, ఉపపద పంచమమున చంద్రుని స్థితి పరిమిత సంతానమును గానీ / ఒక్క కుమారుడును గానీ కలిగి ఉంటారు. ఇదే స్థానములయందు గురు-శనులు గానీ, శుక్ర-శనులు గానీ, శని-చంద్రులు గానీ స్థితి నొందిన యెడల ఆలస్యముగా సంతతి కలుగుతుంది. అదేవిధంగా బుధ-శని-శుక్రులకు, రవి-రాహు-గురుల సంబంధము వలన నవమమనకు, తత్సంబంధము ద్వారా ఉంటే ఆలస్యముగా సంతానం కలుగుతుంది.
- లగ్నము నుండి గానీ, ఆరూఢ లగ్నము నుండి గానీ, కారకాంశ లగ్నము నుండి గానీ, చంద్ర లగ్నము నుండి గానీ, మంత్రారూఢము నుండి గానీ, పంచమాధిపతి శత్రు-నీచ అంశల యందుండినా, ఆ పంచమాధిపతికి షష్ఠాధిపతితో గానీ షష్ఠ స్థానములతో సంబంధముండినా లేదా ఆ పంచమాధిపతి ఆయా స్థానముల నుండి దుస్థానముల యందుండిన సంతానము కలుగదు.
- రవి-శని-బుధుల సంబంధము రాశిలో గానీ, నవాంశము యందు గానీ సంతాన విషయమున అవరోధము. బుధ-శనులు కలిసి ఉపపద సప్తమమందుంటే సంతానముండదు. ఉపపదము నందు, తద్వితీయము నందు కూడా పాపులుండుట సంతాన విషయమున అవరోధము.
- ఉపపద సప్తమము నుండి, జన్మ లగ్న సప్తమము నుండి, నవాంశ లగ్న సప్తమము నుండి, కారకాంశ లగ్న సప్తమము లకు రవి-బుధ-శని లేక శుక్రులకు సంబంధము ఉంటే సంతానము ఉండదు.
-

- లగ్నమునకు తత్పంచమమునకు, ఆరూఢమునకు తత్పంచమమునకు, ఉపపదమునకు తత్పంచమమునకు, కారకాంశ రాశికి తత్పంచమమునకు పాపగ్రహ సంబంధము సంతాన విషయమున అవరోధము
- జన్మలగ్న, ఆరూఢలగ్న, కారకాంశలగ్న, చంద్రలగ్న, ఉపపదముల నుండి పంచమాధిపతికి తత్ షష్ఠాధిపతి సంబంధము పెంపుడు / దత్తతను తెలియజేయును మరియు ఉపపద-పంచమాధిపతుల కూడిక గానీ, వారిద్దరూ కలిసి ఉపపద-మంత్రారూఢములకు పంచమము నుండుట గానీ తటస్థించుట మరియు శని-కుజులు నవమంలో ఉండుట దత్తత యోగములను స్పష్టం చేస్తాయి.
- కేతువు, కుజుడు పంచమంలో స్థితి నొందినా లేదా దృష్టి, సంబంధముల వలన సంతాన నష్టం / గర్భ స్రావాలు జరిగే అవకాశం ఉంటుంది.
- ఉపపదము నుండి ఏకాదశమము, ఉపపదాధిపతి నుండి పంచమము, జన్మలగ్నము నుండి నవమ స్థానముల బేసి మరియు సరి రాశి భేధములను అనుసరించి అధిక /పరిమిత సంతన విషయములు స్పష్టమవుతాయి.

**ఉదాహరణము 1: (స్త్రీ) 1-1-1941, 17.30 గం. మచిలీపట్నం.**

| | | | |
|---|---|---|---|
| కే | గు (శ) | | ల |
| చం | రాశి | | |
| | | | |
| ర బు | కు శు | | రా |

| | | | |
|---|---|---|---|
| | రా | | |
| ల | నవాంశము | | గు బు |
| శు | | | (శ) కు |
| | | చం కే | ర |

| | | | |
|---|---|---|---|
| AL(M) $A_4$ | $A_3$ | $A_{10}$ UP(V) | AL(V) $A_9$ $A_{11}$ |
| | ఆరూఢము | | $A_8$ |
| | | | $A_7$ |
| $A_5$ | $A_6$ UP(M) | | $A_2$ |

ఈ జాతకురాలికి సంతానము లేదు.

ఉపపదం వృశ్చికమైనది. ఉపపద పంచమమున కేతువు. ఉపపదమును వక్ర శని-గురువు వీక్షణ. ఇచ్చట నీచ శని దృష్టి. ఉపపదాధిపతి కుజుడు-శుక్రునితో కలిసి ఉపపదమందు స్థితి.

ఉపపద మంత్రారూఢము ఏకరాశి స్థితి. అందు కుజ శుక్ర స్థితి.

లగ్నాత్తు పంచమాధిపతికి, షష్ఠాధిపతి సంబంధము, షష్ఠ స్థితి. ఉపపదాధిపతికి పంచమాధిపతి షష్ఠమందుండి శనితో కలిసి షష్ఠమందుండుట. కుజ-శుక్ర దృష్టి మంత్రారూఢము నుండి కూడా ఈ స్థితి గమనించవచ్చును.

కారకాంశము కన్య అయినది. ద్వితీయము నందు చంద్ర-కేతువులు, రవి-చంద్రుల ద్విద్వాదశ స్థితి అవయోగముగా గమనించదగినది. నవమాధిపతి శుక్రుడు, పంచమము నందు ఉండగా, శని-కుజ వీక్షణ అంటే మకర శుక్రుని, సింహ శని-కుజ వీక్షణ సంతానమునకు అవరోధము.

ఉపపద పంచమున కేతు స్థితి సంతాన నష్టము సూచితము.

**ఉదాహరణ- 2: (స్త్రీ) 11-12-1944, 12.10 గం. విజయవాడ.**

| | | | |
|---|---|---|---|
| | | | (శ) రా |
| ల | రాశి | | |
| శు | | | |
| బు కే | ర కు | చం | గు |

| | | | |
|---|---|---|---|
| | | ల రా | |
| ర (శ) శు | నవాంశము | | |
| గు | | | (బు) |
| కు | చం కే | | |

| | | | |
|---|---|---|---|
| $A_2$ $A_6$ $A_8$ | $A_9$ | PL | AL $A_3$ $A_5$ $A_{11}$ UP(M) |
| $A_7$ | ఆరూఢము | | |
| | | | $A_{11}$ |
| | $A_{10}$ UP (V) | | $A_4$ |

ఈ జాతకురాలికి ఒకే ఒక మగ సంతానము.

ఉపపదము మిథునము. తదధిపతి బుధుడు ధనస్సు స్థితి. ఉపపదము నందు శని-రాహువులు. తదధిపతి బుధుడు, కేతువు తో కలిసియున్నప్పటికీ ఉపపదమును, తదధిపతిని గురువు దృష్టి వలన సంతానము మరియు గర్భ స్రావము. ఉపపదమునకు పంచమమున చంద్రుని స్థితి, జన్మ లగ్నాత్తు నవమందున చంద్రుని స్థితి ఒక కుమారుని స్పష్టము చేయుచున్నది.

## ఉదాహరణము 3: (స్త్రీ) 21-5-1974, 10.44 గంటలు, నిర్మల్

| | | | |
|---|---|---|---|
| శు | చం | ర బు కే | శ కు |
| గు | రాశి | | ల |
| | | | |
| | రా | | |

| | | | |
|---|---|---|---|
| | గు | కు | |
| ర శు రా | నవాంశము | | బు |
| | | | |
| చం శ | | ల | |

| | | | |
|---|---|---|---|
| | $A_6$ UP(V) | | |
| $A_2$ | ఆరూఢము | | AL(M) |
| AL $A_3$ $a_{11}$ $A_5$ up(m) $a_9$ | | | $A_8A_4a_{10}$ |
| | $A_7$ | $A_8$ | |

ఈ జాతకురాలికి ఒకే ఒక్క మగ సంతానము. సవితి సంతానము నలుగురు ఉన్నారు.

ఉపపదము మకరము కాగా, తదధిపతి మిదునము నందు స్థిర్ఘా నొంది కుజుని తో కలయిక , ఉపపద పంచమమున రవి-బుధ-కేతు స్థితి. ఉపపద నవమమును శని కుజ శుక్ర వీక్షణ .అబార్షన్సు ఉన్నవి.

జన్మలగ్నాత్తు పంచమ రాహువు, నవమ స్థిత శుక్రుడు, ఉపపదము నుండి నవమమును శుక్ర దృష్ఠి, ఏకాదశ రాహువు, సవితి సంతానమునకు కారణమయినాయి. శని-కుజులకు వ్యయము నందు రవి-బుధ స్థితి కుడా పరిగణించాలి. ఉపపదము, పుత్రపదము ఒకేరాశి స్థితి .

## ఉదాహరణము 4: (స్త్రీ) 20-8-1970, 7.17 గంటలు, మంగళగిరి

| | | | |
|---|---|---|---|
| చం | శ | | |
| రా | రాశి | | కు |
| | | | ల ర బు కే |
| | | గు | శు |

| | | | |
|---|---|---|---|
| కు | ర | | శు కే |
| | నవాంశము | | |
| | | | |
| బు శ రా | చం గు | ల | |

| | | | |
|---|---|---|---|
| $AL_4$ | | $AL_8$ | $AL_7$ |
| | ఆరూఢము | | $AL_2$ $AL_6$ |
| AL 10 | | | $AL_1$ $AL_3$ $AL_5$ |
| | AL(M) UP(V) UP(M) | $AL_9$ $AL_{11}$ | |

ఈ జాతకురాలికి ఒకే ఒక్క

ఆడ సంతానము. జన్మ లగ్నాత్తు నవమమున నీచ శని. ఉపపదమునకు నవమము నందు నీచ కుజుడు, ఉపపదాధిపతి ద్వితీయమున కేతు స్థితి. ఉపపదమునకు నీచ శని-కుజ వీక్షణ మొదలగునవి మిత సంతానమునకు కారణమయినవి.

ఉపపద నవమము, సరి రాశి. కారకంశ మీనము కాగా, పంచమము కటకం, నవమం వృశ్చికము నందు గురువు-నీచ చంద్ర స్థితి, ఉచ్చ నొందిన రవి వీక్షణ ఉన్నప్పటికీ, సరి రాశి స్థిత గురువు స్త్రీ సంతానమునకు కారణమైనది. గర్భ స్రావములు నాలుగు అయినవి. పుత్రపదము నందు రవి-బుధ-కేతు స్థితిని కుడా గమనించాలి. వీరి తండ్రి గారికి పుత్ర సంతానము లేదు. ఇద్దరు స్త్రీ సంతానమే. ఇది కుడా పరిగణ లోనికి తీసుకోవాలి.

**ఉదాహరణము 5: (స్త్రీ) 27-3-1972, 2.48 గం. బాపట్ల**

| | | | |
|---|---|---|---|
| (బు) ర | శు | శ కు | |
| | రాశి | | కే |
| ల రా | | | చం |
| గు | | | |

| | | | |
|---|---|---|---|
| శ రా | ల | | చం |
| కు | నవాంశము | | గు |
| (బు) | | | |
| శు | | ర | కే |

| | | | |
|---|---|---|---|
| $A_5$ | | | $A_4$ |
| | ఆరూఢము | | |
| | | | $A_2$ |
| $A_6$ UP(V) | $A_{11}$ UP(M) | $A_8$ $A_{10}$ | AL $A_7$ $A_3$ $A_9$ |

ఈ జాతకురాలికి ఒకే ఒక్క స్త్రీ సంతానము.

లగ్న స్థిత రాహువు, పంచమమున శని-కుజులు, అష్టమమున చంద్రుడు, నవమాధిపతి వక్రించుట సంతాన నష్ట సూచితము. ఆరు సార్లు గర్భస్రావము జరిగినది. ఉపపద పంచమమున రవి-బుధులు, ఉపపదాధిపతికి పంచమమును రవి-బుధుల స్థితి గురు దృష్టి వలన స్త్రీ సంతానము కలిగినది.

కారకాంశం కటకము కాగా, నవమము నందు శని-రాహు స్థితి. సరి రాశి నందు కేతు-శుక్ర-చంద్ర వీక్షణ ఉన్నప్పటికీ సరి రాశి స్థితి సంతాన పరిమితిని స్పష్టము చేయుచున్నది.

పుత్రపదము నందు రాహువు-నీచ బుధ(వ) స్థితి. ఉపపద పంచమము అయినది. ఉపపద నవమము నందు కేతు స్థితి, సరి రాశి యగుట

## ఉదాహరణము: 6 (స్త్రీ) భార్య 15-11-1974, 9.30 గం. పొన్నూరు

| | | | |
|---|---|---|---|
| | | కే | (శ) |
| గు | రాశి | | |
| | | | |
| ల | చం శు రా | ర కు బు | |

| | | | |
|---|---|---|---|
| కు | | (శ) | ర కే |
| గు | నవాంశము | | ల శు |
| బు | | | |
| రా | | చం | |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | AL $A_5$ | $A_6$ | |
| $A_7$ PL | ఆరూఢము | | |
| $A_4$ | | | |
| $A_9$ $A_{11}$ | $A_2$ $A_{10}$ URM | $A_3$ | UP (M) |

ఈ జాతకురాలికి ఇద్దరు మగ సంతానము.

ధనుస్సు లగ్నము కాగా పంచామాదిపతి కుజుడు ,నవమాదిపతి రవి, కలసి ఎకాదశము నందు బుధిని తో కలసి ,ఉపపద వ్యయము నందు,

పుత్రపదంను చంద్ర శుక్ర రాహు గురు వీక్షణ.

ఉపపదము వృశ్చికము కాగా తదధిపతి వ్యయమున స్థితి. శుక్ర-కుజల పరివర్తన.

ఉపపద నవమును గురువు వీక్షించుట.

కారకాంశము కుంభము కాగా నవమము నందు చంద్రుని స్థితి పురుష సంతానమును సూచించును.

## ఉదాహరణ- 7 : (స్త్రీ) 16-8-1966, 09:09 గంటలు, సిద్దిపేట

| | | | |
|---|---|---|---|
| శ | రా | | గు కు |
| | రాశి | | ర చం బు శు |
| | | | |
| | | | ల |

| | | | |
|---|---|---|---|
| ర | ల | కే | గు కు |
| చం | నవాంశము | | |
| | | | (శ) శు |
| | రా | బు | |

| | | | |
|---|---|---|---|
| | $A_2$ $A_6$ | AL $A_5$ | URM URV |
| | ఆరూఢము | | $A_{11}$ |
| $A_3$ | | | $A_8$ $A_{10}$ |
| $A_4$ | | | $A_7$ $A_9$ |

ఈ జాతకురాలికి ఇద్దరు స్త్రీ సంతానము.

ఉపపదము మిథునము కాగా, అందు గురు-కుజ స్థితి. ఉపపదాధిపతి బుధుడు ద్వితీయము నందుండగా చంద్ర-శుక్ర-రవులతో కలయిక.

ఉపపద నవమును రవి-చంద్ర-బుధ-శుక్ర వీక్షణ

అధిక భాగలు కలిగిన గ్రహముగా చంద్రుడు ఆత్మకారకునిగా నవాంశము నందు కుంభ స్థితి వలన కుంభము కారకాంశ కాగా నవమము నందు బుధుడు స్థితి, వక్రశని- శుక్ర- చంద్ర వీక్షణ స్త్రీ సంతానమునకు కారణమయినది.

**ఉదాహరణము 8: (స్త్రీ) 8-5-1976, 13.19 గం. తెనాలి.**

| | | | |
|---|---|---|---|
| | గు ర శు కే | బు | |
| | రాశి | | శ కు |
| | | | ల చం |
| | | రా | |

| | | | |
|---|---|---|---|
| బు రా | | | చం |
| | నవాంశము | | ల శ కు శు |
| | | | గు |
| | ర | | కే |

| | | | |
|---|---|---|---|
| A4 A10 | A11 | A8 UP(M) | |
| | ఆరూఢము | | |
| A2 | | | A6 |
| AL A7 | | A3 A9 | UP(V) |

ఈ జాతకురాలికి ఒక మగ, ఒక ఆడ సంతానము. జన్మ లగ్నాత్తు నవమము నందు గురు- రవి- శుక్ర- కేతు స్థితి.

ఉపపదము వృషభము కాగా, నవమమును చంద్రుడు వీక్షించుట. ఉపపదాధిపతి శుక్రుడు- రవి- గురుల సంయోగము స్త్రీ, పురుష సంతానమును స్పష్టము చేయుచున్నది.

కారకాంశం సింహం కాగా నవమమును రవి వీక్షణ. రవిని కుజ- శుక్ర- శని వీక్షణ.

**ఉదాహరణము 9: (స్త్రీ) 11-4-1969, 19.15 గం. హైదరాబాదు.**

| | | | |
|---|---|---|---|
| ర (శు) రా | శ బు | | |
| | రాశి | | |
| చం | | | |
| | కు | ల | కే (గు) |

| | | | |
|---|---|---|---|
| ర | బు | శ | |
| కే (గు) | నవాంశము | | చం |
| కు (శ) | | | రా |
| ల | | | |

| | | | |
|---|---|---|---|
| A5 | | | A5 A7 |
| A9 PL | ఆరూఢము | | A3 A4 A10 UP(M) |
| A8 | | | AL |
| | A2 UP(V) | A11 | |

ఈ జాతకురాలికి ముగ్గురు సంతానము. ఇద్దరు ఆడ పిల్లలు, ఒక మగ పిల్లవాడు జన్మ లగ్నాత్తు పంచమము కుంభము, నవమము మిథునము, ఏకాదశము సింహము భేసి రాశులు.

లగ్నాత్తు సప్తమము నందు పంచమ-నవమాధిపతులగు శని-బుధుల కలయిక, అందు శని నీచ స్థితి.

లగ్న-లాభాధిపతుల కలయిక మీనము నందు ద్విస్వభావ రాశి స్థితి, రాహు సంయోగము – గురు దృష్టి

ఉపపదము కటకము కాగా, నవమము నందు రవి-శుక్ర-రాహువు స్థితి, గురు దృష్టి.

కారకాంశము మకరము కాగా, నవమమును రవి వీక్షణ మగ సంతానమును సూచించును.

జన్మ లగ్నము నుండి సప్తమమున శని-బుధులు, ఉపపదము నుండి నవమమున రవి-శుక్ర(వ)-రాహు స్థితి వలన అధిక సంతానమును సూచిస్తున్నప్పటికీ, నీచ శని-బుధులు లగ్నాధిపతితో ద్విద్వాదశము, ఉపపద నవమము సరి రాశి అగుట వలన ముగ్గురు సంతానమునకు పరిమితమైనారు.

కానీ, ఈ జాతకురాలి తోబుట్టువుల వైపుగానీ, భర్త వైపు తోబుట్టువులలో గానీ, అంటే కుటుంబ నేపథ్యములో వీరికే ముగ్గురు సంతానము.

**ఉదాహరణము 10: (పురుష) 1-10-1962, 21.30 గం. నరసరావుపేట**

| | | | |
|---|---|---|---|
| | | ల | |
| (గు) | రాశి | | కు రా |
| (శ) | | | కే |
| | | చం శు | ర (బు) |

| | | | |
|---|---|---|---|
| | (శ) కే | ల ర శు | |
| చం | నవాంశము | | కు |
| (గు) | | | (బు) |
| | | రా | |

| | | | |
|---|---|---|---|
| AL $A_7$ UP(M) | $A_8$ | | |
| | ఆరూఢము | | |
| $A_3$ $A_9$ $A_{11}$ | | | |
| $A_2$ $A_{10}$ | | $A_4$ $A_6$ UP(V) | $A_5$ |

ఈ జాతకులకు ముగ్గురు సంతానము. ఇద్దరు ఆడ పిల్లలు, ఒక మగ పిల్లవాడు.

జన్మ లగ్నాత్తు పంచమమున రవి-బుధులు. పంచమాధిపతి వక్రించి ఉచ్ఛ స్థితి. నవమము నందు శని(వ) స్వక్షేత్ర స్థితి. ఉపపదము మీనము కాగా, తదధిపతి వ్యయము నందు స్థితి. ఉపపద సప్తమము న పుత్రపద, అందు రవి బుధుల(వ) స్థితి.

ఉపపద పంచమమున కుజ-రాహువుల స్థితి సంతాన నష్టమును కూడా సూచించును. ముగ్గురు మగ పిల్లలు 6వ నెలలోపు పుట్టి పోయినారు. కారకాంశము కుంభము కాగా, నవమము నందు రాహు స్థితి, రవి-శుక్ర-బుధ వీక్షణను పరిగణించాలి.

**ఉదాహరణము 11: (పురుష) 20-1-1965, 10.56 గంటలు, మఛిలీపట్నం.**

| | | | |
|---|---|---|---|
| ల | గు | రా | |
| శ | రాశి | | |
| ర | | | చం |
| బు శు | కే | | కు |

| | | | |
|---|---|---|---|
| కే | | | |
| ర కు | నవాంశము | | చం |
| ల | | | బు శు |
| | | గు | రా |

| | | | |
|---|---|---|---|
| $A_7$ | | AL | $A_4$ $A_6$ |
| $A_2$ $A_5$ $A_8$ UP(V) | ఆరూఢము | | $A_3$ $A_9$ UP(M) |
| | | | $A_{10}$ |
| | | | $A_6$ |

ఈ జాతకులకు ముగ్గురు సంతానము. ఇద్దరు ఆడ పిల్లలు, ఒక మగ పిల్లవాడు.

ఉపపదము కటకము కాగా, నవమమును కుజ-బుధ-శుక్ర వీక్షణ. పంచమమున కేతువు గర్భ స్రావములు జరిగినవి.

ఉపపదాధిపతికి పంచమము నందు బుధ-శుక్ర స్థితి, ఉపపద పంచమమున గురు దృష్టి, కుజ-బుధ-శుక్ర సంబంధము వలన ఆడ పిల్లలు, ఒక మగ సంతానము కలిగినది.

**ఉదాహరణము 12: (పురుష) 21-9-1958, 15.20 గం. మఛిలీపట్నం.**

| | | | |
|---|---|---|---|
| కే | | కు | |
| | రాశి | | |
| ల | | | బు శు |
| చం | శ | గు | ర రా |

| | | | |
|---|---|---|---|
| కే | | ల | |
| ర కు శ | నవాంశము | | |
| | | | |
| గు | | బు శు | చం రా |

| | | | |
|---|---|---|---|
| | | $A_3$ $A_7$ | $A_4$ $A_{10}$ UP(M) |
| | ఆరూఢము | | $A_9$ |
| | | | $A_2$ UP(V) |
| | $A_5$ $A_{11}$ | $A_6$ $A_8$ | AL |

ఈ జాతకులకు ఇద్దరు స్త్రీ సంతానము. మకరము లగ్నము కాగా, పంచమము నందు కుజ స్థితి.

ఉపపదము మిథునము కాగా, చంద్ర-రవి-రాహు-కేతువుల వీక్షణ. తదధిపతి బుధుడు శుక్రునితో చేరి లగ్నమును వీక్షించుట స్త్రీ సంతానము సూచితము. కారకాంశం కుంభము

కాగా అందు శని-కుజ స్థితి నొంది, నవమము నందున్న బుధ-శుక్ర స్థితిని వీక్షణ స్త్రీ సంతానమునకు కారణము అయినది.

**ఉదాహరణము 13: పురుష, 6-3-1968, 3.32 గంటలు, హైదరాబాదు**

| | | | |
|---|---|---|---|
| శ కు రా | | చం | |
| ర | రాశి | | |
| బు శు | | | (గు) |
| ల | | | కే |

| | | | |
|---|---|---|---|
| | ర | (గు) | |
| చం రా | నవాంశము | | |
| | | | ల బు శు కే |
| శ కు | | | |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | $AL_1$ $A_3$ $A_{11}$ | $A_2$ $A_{10}$ UP(M) | |
| $A_5$ | ఆరూఢము | | UP(V) |
| $A_4$ | | | $A_7$ $A_9$ |
| | | | $A_6$ |

ఈ జాతకులకు ఇద్దరూ మగ పిల్లలు.

ఉపపదము వృషభము, తదధిపతి నవమము నందు సరి రాశి కాగా, పంచమాధిపతి బుధునితో కలయిక పరిమిత సంతానమును, బేసి రాశి గురు దృష్టి వలన పురుష సంతానమును సూచించును.

లగ్నాత్తు పంచమాధిపతి కుజునకు రవి-రాహుల సంయోగము, నవమము నందు గురు స్థితి, ఉపపద పంచమమున కేతు స్థితి వలన ఇద్దరు మాత్రమే కలిగినారు.

**ఉదాహరణము 14: (పురుష) 13-1-1949, 20.44 గంటలు, హైదరాబాదు.**

| | | | |
|---|---|---|---|
| | రా | | చం |
| | రాశి | | |
| బు కు | | | ల (శ) |
| గు శు ర | | కే | |

| | | | |
|---|---|---|---|
| | కు | శు | ల బు రా |
| | నవాంశము | | (శ) |
| చం | | | |
| ర కే | | | గు |

| | | | |
|---|---|---|---|
| $A_4$ $A_6$ UP(M) | AL | $A_2$ UP(V) | |
| $A_3$ $A_7$ | ఆరూఢము | | $A_8$ $A_{10}$ |
| | | | $A_{11}$ |
| $A_5$ | | $A_9$ | |

ఈ జాతకులకు ఇద్దరు సంతానము. ఒక మగ, ఒక ఆడ సంతానము కలిగి ఉన్నారు.

ఉపపదము మీనము కాగా, పంచమాధిపతి చంద్రుని గురు-శుక్ర-రవి గ్రహములు వీక్షించుట, పుత్రపద స్థానమున రవి-గురు-శుక్ర స్థితి సంతాన యోగమును స్పష్టము చేయుచున్నది.

లగ్నాత్తు పంచమము నందు గురు-శుక్ర-రవి స్థితి, కారకాంశము కటకము కాగా పంచమమును కుజ వీక్షణ, నవమమును గురువు వీక్షంచుట ఇద్దరు సంతానమునకు కారణమయినారు.

**ఉదాహరణము 15: (పురుష) 3-10-1976, 8.30 గంటలు, తెనాలి.**

| | | | |
|---|---|---|---|
| | కే | (గు) | |
| | రాశి | | శ |
| చం | | | బు |
| | | ల రా కు శు | ర |

| | | | |
|---|---|---|---|
| | ల | ర | చం |
| (గు) శు | నవాంశము | | కే |
| రా | | | |
| శ బు | | కు | |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | $A_7$ | | |
| | ఆరూఢము | | $A_6$ $A_{10}$ UP(V) |
| AL(M) $A_4$ | | | |
| $A_5$ | | AL $A_3$ $A_9$ $A_{11}$ | $A_2$ UP(M) |

ఈ జాతకులకు కవల పిల్లలు. ఒక ఆడ, ఒక మగ.

జన్మ లగ్నాత్తు పంచమము కుంభము కాగా, తదధిపతి శని వీక్షణ. నవమము మిధునము కాగా రవి వీక్షణ.

ఉపపదము కన్య కాగా, తదధిపతి బుధుడు వ్యయము నందుండి, వ్యయాధిపతి అయిన రవి తో పరివర్తన కలిగియుండుట. ఉపపద పంచమము నందు చంద్రుడు స్థితి, శని తో పరివర్తన కలిగి యుండుట.

ఉపపదాధిపతి బుధుని నుండి పంచమము పుత్రారూఢము కాగా తదధిపతి గురువునకు కుజ-శుక్ర-రాహు వీక్షణ.

కారకంశము ధనస్సు కాగా, నవమమును రాహు-కుజ వీక్షణ .

మకర చంద్రుని, సింహ బుధుని దృష్టి కవలలకు కారణమయినది.

**సశేషం-----**

# जातक सार संग्रहम्

## { स्थिर दशा }

-Sampath kumar.M

श्लो॥ अथ शिथर दशा फल कथनप्रकारः-पुंसां लग्नमारभ्य , स्त्रीणां चतुर्थमारभ्य , पुंसांक्रमेण –स्त्रीणां व्युत्क्रमेण दशां नीत्वा तत्तद्दशा राशितः ,तन्नवांश राशितः तद् द्वादशांश राशितश्च तत्तद् भावानां उच्चनीचसुहृच्चतृग्रहयोगवशात् तत्तत् फलं वदेत्। तदुक्तम्-

श्लो॥ पुरुषश्चेत्ततो नेया स्त्रीचेत्स्थिर दशां ततः।
दर्पणाद्राशि भेदांश्च द्रेकाण-द्वादशांशकैः॥
चतुर्विध दशाप्रोक्ता तां नीत्वा तत्फलं वदेत्।
व्युत्क्रमात्क्रमतो ग्राह्या सर्वदा स्त्रीनराख्ययोः
द्रेक्काणांशैर्भावदशां विना सर्वत्र योजयेत्।
उच्चनीचसुहृच्चतृ ग्रहदृष्टि विभ्दतः।
फलंब्रूयात्विचार्यैवं कदाचिन्नमृषा भवेत्।
तद्द्शधिकार सूत्रं तु वक्ष्यमाण योगार्थ दशा साधारणत्वात्तत्रैव विस्तृतेति ।
इति स्थिरदशा फल कथन प्रकारः॥

Sthira Dasa starts from Asc for Males in direct manner and from 4th for Females in reverse manner.Verify the positions of planets from Sign-Navamsa-and Dvadasamsa[D-1;D-9-D-12] respectively.This will not go wrong.

**-Continues ……………………..**

# Shula dasa


**-T Dileep**

Shula dasa is one of the ayur dasas in jaimini astrology. Find out the strongest sign amoung the ascendant and 7th sign. From the strongest sign, dasa starts. Dasa years will be 9 yrs. Dasa always in regular order(udaya chakra).

Points:

- Trine signs if afflicted by malefics from the running dashas cause death to the native.

Examples;Gender : Male;Dob : May 25. 1998;7:25 Am;Hydearabad




Explanation: Here the strongest amoung 1/5/9 signs from lagna is aquarius since 2 planets are posited in it, whereas gemini , libra have no planets posited.


Dasa sequence :

Aquarius - 1998 + 9 - 2007
Pices - 2007 + 9 - 2016
Aries - 2016 + 9 - 2025

Native died in oct 2017. So he died in aries dasha. If we observe the trine signs of aries , trine signs are aries,leo,sagittarius. Aries sign is posited by malefic natal saturn, natal rahu/ketu aspects it. Regarding leo sign, malefic rahu is

posited in it. At the time of death , transit saturn/mars aspects dasha sign and transit mars is posited in leo. All the above factors leads to death of native.

EXAMPLE 2 : Male;Dob : Aug 1. 1960; 2:45 pm ;Kakinada




Explanation: Here the strongest amoung 1/5/9 signs from ascendent is cancer since 2 planets are posited in it, whereas scorpio , pices have no planets posited.

dasa sequence :

cancer -1960 + 9 - 1969
leo -1969 + 9 - 1978
virgo - 1978 + 9 - 1987
libra - 1987 + 9 - 1996
scorpio – 1996 + 9 - 2005
sagittarius - 2005 + 9 - 2014
capricorn - 2014 + 9 - 2023

Native died in july 7th,2014 . Dasha is Capricorn . Trine signs are Capricorn,taurus,virgo. Taurus is posited with malefic natal mars and also aspects Capricorn. Malefic rahu aspects capricorn . At the time of death, transit

rahu is posited in leo and aspects capricorn sign. All the above factors leads to death of native.

*Good luck*